# మిడ్‌నైట్ ఛానెల్

**"మధూ, మధూ!" పిలిచింది సమీర.**

**మధు ఆగి చూశాడు. వెంటనే ఏదో అర్జంటు పని వున్న వాడిలా వేగంగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయాడు.**

సమీర ఆశ్చర్యంగా అతను వెళ్లిన వైపే చూస్తూండిపోయింది. తనని చూస్తే చాలు, వెయ్యి కేండిల్ బల్బులా వెలిగిపోయే మధు ముఖం ఈ రోజెందుకో బాగా చిన్నబోయి వుంది. ఏదో సమస్యతో సతమతమవుతున్నట్టున్నాడు... ఏమిటది?...

ఎప్పుడూ అతనే తనని వెతుక్కుంటూ వచ్చి పలకరించేవాడు. అయిదు నిమిషాల పాటు తను కనపడకపోతే పిచ్చెక్కినట్టు కాలేజి అంతా ప్రతి కార్నర్ లోనూ తనకోసం వెతుకుతూ గంగ వెర్రులెత్తినట్టు తిరిగే మధు- తన ప్రియమైన మధు- ఈ రోజెందుకో బాగా డల్‌గా వున్నాడు. తను పిలిచినా పలక్కుండా, తప్పు చేసినవాడిలా పారిపోయాడు.

ఏం జరిగింది? తన వాళ్ల కెవరికైనా సుస్తీ చేసిందా? అయితే మాత్రం తనకెందుకు చెప్పకుండా పోతాడు? పైగా అతనెందుకు నీరసించిపోతాడు? బెంగపెట్టుకున్నాడా? అతను తన తల్లిని బాగా ప్రేమిస్తానని చెప్పాడు. ఆమెకి తలనొప్పి వచ్చినా తను భరించలేనని, ఈలోకంలో తల్లి తర్వాత ప్రేమించేది తననేనని చాలాసార్లు చెప్పాడు మధు. అయితే, ఆమెకు నలతగా వుందేమో! కనుక్కోవాలి. మధు అంత విచారంగా వుండటం తనెన్నడూ చూడలేదు.

మధు చాలా సెన్సిటివ్. చిన్న విషయానికే జావగారిపోతాడు. తను అనుకున్నది కాకపోతే కుంగిపోతాడు. ఓ పట్టాన తన మనసులో వున్న విషయాన్ని బయటపెట్టడు. లోలోపల తర్జన భర్జన చేసుకున్నాక గాని ఆ విషయం చెప్పడు. అయితే అతను చాలా సిన్సియర్. అబద్ధమంటే అతనికి గిట్టదు. చాలా స్ట్రెయిట్ ఫార్వర్డ్‌గా ఉంటాడు. అందుకే అతనికి స్నేహితులు చాలా తక్కువ. స్నేహానికి ప్రాణం పెట్టే వ్యక్తి. అందుకే అతను తనని బాగా ఆకర్షించాడు. మొదట్లో అతను తనని తప్పించుకు తిరిగేవాడు. అసలు అమ్మాయిలంటే అతను ఆమడ దూరంలో వుంటాడు. చాలా రిజర్వుడు. అలాంటిది కాలేజి కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో తనకి దగ్గరయ్యాడు. మాటా మాటా కలిసింది. ఇరువురి చూపులు కలిశాయి. ఒకరి మీద మరొకరికి సదభిప్రాయం కుదిరింది. ఎంతమంది తమ చుట్టూ తిరుగుతున్నా తామిద్దరూ ప్రతిరోజూ కలుసుకుని మాట్లాడుకోకుండా వుండలేని స్థితికొచ్చారు. తామిద్దరి మధ్య ఇంటిమసీ పెరిగింది. ప్రేమ దానంతట అదే పుట్టుకొచ్చింది.


ఏరోజూ తనని చూడకుండా అతను, అతన్ని చూడకుండా తనూ వుండలేరు. తమ మధ్య అరమరికలు లేవు. మనస్పర్థలు లేవు. బేధాభిప్రాయాలు లేవు. అలాంటి మధు ఈరోజు తను పిలుస్తున్నా పట్టించుకోకుండా తప్పించుకు వెళ్లిపోయాడంటే ఏదో బలమైన కారణమే వుండాలి. అదేమిటో తెలుసుకునే వరకు తనకు మనస్థిమితం లేదు.

అలోచనలతో అన్యమనస్కంగా నడుస్తున్న సమీర - ఎదురుగా వస్తున్న హిస్టరీ లెక్చరర్ని డాష్ ఇవ్వబోయి, అంతలోనే నిలదొక్కుకుని, ఆయన వంక చూడలేక ఎటో చూస్తూ సారీ చెప్పేసి, హడావుడిగా క్లాసుకి వెళ్లిపోయింది.

సాయంత్రం అయిదు నిమిషాలు ముందుగానే గేటు దగ్గర మధుకోసం ఎదురు చూస్తూ నిల్చుంది. కాని మధు జాడ ఎక్కడా కనిపించలేదు.

సాగరిక కనిపించింది. ఆమె తన క్లోజ్ ఫ్రెండ్! మధుకి తనకి మధ్య నున్న ప్రేమాయణం గురించి ఆమెకు బాగా తెలుసు. తామిద్దరు త్వరలో పెళ్లి

## సెక్స్ ఎడ్యుకేషన్



చేసుకోబోతున్నట్టు కూడా ఆమెకు తెలుసు. తమ పెళ్లికి తమ ఇరు కుటుంబాలు సుముఖంగా వున్న ట్టు కూడా ఆమెకు తెలుసు.

''ఏవిటే సమీ, మధు కోసమేనా?'' అంటూ పలకరించింది సాగరిక.

సమీర మౌనంగా తలూపింది.


''అతను గంట క్రితమే కాలేజి వదలి వెళ్లిపోవటం మా క్లాసురూం నించి చూశాను.'' అన్నది సాగరిక.

సమీర తీవ్రమైన ఆశాభంగంతో, ''గంట క్రితమే వెళ్లిపోయాడా? అరె, ఎప్పుడూ ఒంటరిగా వెళ్లడే! ... పైగా నాకు చెప్పకుండా అసలే వెళ్లడు. చాలా చిత్రంగా వుంది '' అన్నది.

''మధు ఈరోజు చాలా డల్‌గా కనిపించాడే! మీరిద్దరూ పోట్లాడుకున్నారా?''

''ఊహు, అదేం లేదే!... నాకూ అలాగే కనిపించాడు. నువ్వు కూడా గ్రహించావన్నమాట! అతని అమ్మగారికేమైనా సుస్తీ...''

''ఏమో మరి! నాక్కూడా ఏమీ చెప్పలేదు.





## పెళ్లా? నటనా?

***మీ***నాకి రజనీతో 'ముత్తు'లో నటించడం, జపాన్‌లో కూడా ఆ సినిమా సూపర్ హిట్ అవడం, మీనా అంటే ఎక్కడలేని క్రేజ్ ఏర్పడటం జరిగింది. జపాన్ యాడ్ ఏజెన్సీలైతే ఏకంగా వాళ్ల ప్రకటనల చిత్రాల్లో నటించమని మీనా వెంట పడ్డారు. ఈ క్రేజీకి రజనీయే కారణం కాబట్టి తను పెళ్లి చేసుకునే లోగా రజనీతో మరో సినిమా చేయాలని తెగ ఊగిపోతోందిట మీనా. ఆ మాటని రజనీ చెవిలో పడేలా చేసేసరికి, 'నెక్స్ట్ సినిమా చేద్దాగానీ పెళ్లైనా సినిమాలు మానొద్దు' అన్నాడుట. దీంతో మీనాకి నటించాలా, లేక పెళ్లి చేసుకోకుండా ఆగిపోవాలా? అన్న మీమాంసలో పడింది.

ప్రతిరోజు నన్ను చూడగానే పలకరింపుగా నవ్వుతాడా ... ఈరోజు నేను నవ్వినా తను నవ్వలేదు. ఎందుకో మరి...?!''

''నువ్వంటే సరే, నేను పలకరించినా మౌనంగా ఏదో పనున్నవాడిలా వెళ్లిపోయాడు. నాకే చాలా చిత్రంగా అనిపించింది.''

''రేపు ఉదయం కాలేజి కొస్తాడు కదా, అడుగుదాంలే...''

ఓదార్చింది సాగరిక.

సమీర అన్యమనస్కంగానే ఇంటికి బయల్దేరింది.

ooo

అయితే, మధు ఆ మర్నాడు కాలేజికి రాలేదు.

సమీరకి చాలా ఆందోళనగా వుంది. అంతకుమించి విచారంగా వుంది. మధు వాళ్ల ఇంట్లో ఎవరికో ఏదో అయింది. లేకుంటే అతను కాలేజి మానడు.

తను వాళ్లింటికి వెళ్లి కనుక్కుంటే...!?

ఊహు, అది తన వల్ల అయ్యేపని కాదు. ఇప్పటివరకు ఎన్నడు వాళ్లింటికి పోలేదు తను. ఇప్పుడు వెళ్లటం- అందునా సంబంధం నిశ్చయం కాబోతున్న సమయంలో- ఎందుకో, బావుండదనిపిస్తోంది.

రేపు కూడా చూసి, రాకపోతే అప్పుడు తమ్ముడినో, తల్లినో వెంటబెట్టుకుని మధు ఇంటికి వెళ్లాలి. అంతదాకా తన మనసు కుదుట పడేలా లేదు.

ఆ రోజంతా అన్యమనస్కంగానే గడిపింది సమీర.

ooo

ఆ రోజంతా అన్యమనస్కంగానే గడిపాడు మధు.

తనకేదో అయింది. అనుమానం లేదు. వారం రోజుల క్రితం బలవంతాన తనచేత ఆ పని చేయించిన ఎదురింటి ప్రమీల గుర్తొచ్చింది.

ప్రమీల వయసు పాతికేళ్లుండవచ్చు. ఆమెకి పెళ్లయింది. అయితే రెండేళ్ల క్రితం ఆమె భర్త స్కూటర్ యాక్సిడెంట్లో పోయాడు. అప్పట్నుంచి ఆమె పుట్టింట్లోనే వుంటోంది.

ఆమె కొన్నాళ్లుగా తనవైపు తినేసేలా చూస్తోంది. అది తను గుర్తించాడు. కాని ఆమెవైపు చూడాలంటేనే భయం! తనకి నిండా ఇరవయ్యేళ్లు లేవు. చదువుకుంటున్నాడు. పైగా చదువు పూర్తయ్యాక సమీరతో పెళ్లి చేయటానికి ఇరువైపు పెద్దలు నిర్ణయించారు.

ఇటువంటి సమయంలో ప్రమీల చూపులతో తనను వేధిస్తోంది. తనని వెంటాడుతోంది. తనెంతగా తప్పించుకు తిరుగుతున్నా ఆమె తనను వేటాడటం మానలేదు.

ఆమె రెండు మూడు సార్లు తమ ఇంటికి కూడా వచ్చింది. వచ్చినపుడల్లా కావాలని తను చదువుకుంటున్న గదిలోకి వచ్చి కూచునేది. ఏవో అర్థం పర్థం లేని ప్రశ్నలు వేసేది. కావాలనే తనని ఆనుకున్నంత సమీపంలో కూచునేది. ఆమె వెచ్చటి ఊపిరి తన నుదురుకు కాల్చేసేది. ఆ సందర్భాల్లో తనకి చాలా ఇబ్బందిగా, సిగ్గుగా భయంగా వుండేది.

సమీర, తను ఎన్నోసార్లు చాలా సన్నిహితంగా కూచుని కబుర్లు చెప్పుకున్నా ఏమీ అనిపించేది కాదు. ఇబ్బందిగా, అసౌకర్యంగా వుండేది కాదు. హాయిగా, ఆనందంగా ఉత్సాహంగా సరదాగా ఉండేది. గంటల తరబడి సమీరతో ఉల్లాసంగా కబుర్లు చెప్పుకుంటుంటే కాలమే తెలిసేది కాదు.

అలాంటిది, ప్రమీలతో అయిదు నిమిషాలు మాట్లాడాలంటేనే బెరుగ్గా, అనీజీగా, నిరుత్సాహంగా ఏదోలా వుండేది.

అందుక్కారణం ఆమె చేష్టలే! కావాలని పమిట జార్చి అందాలను బహిర్గతం చేసేది. అతన్నెక్కడెక్కడో తాకేది. ఏవేవో అసందర్భమైన విషయాలు ప్రస్తావించేది. పిచ్చి పిచ్చి ప్రశ్నలతో అతనికి పిచ్చెత్తించేది. ముఖం మీద ముఖం పెట్టి, ముద్దు పెట్టుకునేంత దగ్గరగా పెదాల దగ్గరకు పెదాలను తెచ్చి అతని కళ్లలోకి కొంటెగా, కోరికగా, చిలిపిగా చూసేది. అదోలా గమ్మత్తుగా నవ్వేది.

మధుకి అలాంటి సమయాల్లో చాలా భయం వేసేది. ఒళ్లంతా చెమట్లతో తడిసిపోయేది. ఆమె కళ్లల్లోకి సూటిగా చూడటానికి భయం వేసేది. చాలా మొహమాటంగా వుండేది. ఫ్యాన్ ఫుల్ స్పీడుతో తిరుగుతున్నా ఉక్కగా, అసౌకర్యంగా వుండేది. నాలుక పిడారిపోయేది, శరీరం సన్నగా వణికేది. మనసంతా వేదనగా ఆరాటంగా ఏదో తెలీని భావంతో నిండిపోయేది. ఆమె ఎంత తొందరగా అక్కడినుంచి వెళ్లిపోతుందా అని ఎదురు చూసేవాడు.

-సరిగ్గా వారం రోజుల క్రితం ఓ సంఘటన జరిగింది.

అమ్మ, నాన్న, తమ్ముడు, చెల్లాయి హైదరాబాద్ పెళ్లికి వెళ్లారు. తనకి ఫైనల్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ కావలసి వుంది. మరో పది రోజుల్లో ప్రిపరేషన్ హాలిడేస్ ఇచ్చేస్తారు. అందుకని తను పెళ్లికి వెళ్లకుండా ఇంట్లో వుండి చదువుకుంటున్నాడు.

రాత్రి తొమ్మిదిన్నర అయింది.

తనగది తలుపునెవరో తట్టారు.

తాను లేచి తలుపు తెరిచి, వచ్చిన మనిషిని చూసి నిర్ఘాంతపోయాడు.

ఆమె ప్రమీల!

తెల్లటి మల్లెపూవులాంటి చీర, జడలో మల్లెలు, సంపెంగలు ఆమె చీరకు కాంబినేషన్‌లా అమరాయి. ఆమె ఒంటిమీది నుంచి ఏదో స్ప్రే పరిమళం గదంతా అలముకుంది. మధు ఉక్కిరిబిక్కిరై పోయాడు.

ఆమె లోపలి కొచ్చి తలుపు బోల్టుపెట్టి, పెద్ద లైటు తీసేసింది.

మధు తారెత్తిపోయాడు.

''ఏమిటిది? తలుపులు ఎందుకు మూశావు? లైటెందుకు తీసేశావు? అసలు ఈటైంలో ఇక్కడ

నీకేం పని?'' కంగారుగా అడిగాడు.

''నిన్నేం కొరుక్కు తినెయ్యనులే! భయపడకు ...'' అంటూ అమాంతం మధును సుడిగాలిలా చుట్టేసింది ప్రమీల.

''ప్రమీలా ... నువ్వు ... ఏమిటిది? ...'' అంటూ ఆమె పట్టునుంచి విడిపించుకోబోయాడు- కాని ఆమె తన పట్టు మరింత బిగించింది. అతనికి గిలిగింతలు పెట్టింది. అతని శరీరంలో ఎక్కడెక్కడో తడిమింది. అతనిలోని మగాడ్ని రెచ్చగొట్టింది.

మధు చాలాసేపు ప్రతిఘటించాడు. కాని ఆమె బలం ముందు అతను ఎంతోసేపు నిలబడలేకపోయాడు. గాఢమైన కోరికతో ఆమె అతన్ని లొంగదీసుకోవటం ప్రారంభించింది.

మధుకు ఊపిరాడలేదు. తన శరీరానికి అతన్ని అదుముకున్నది ప్రమీల. రెండు శరీరాలకు మధ్య గాలి కూడా చొరనివ్వకుండా గాఢంగా కౌగిలించుకుని అతని ఒళ్లంతా ముద్దులతో ముద్రలు వేసింది.

మధు తనని తాను నిగ్రహించుకునేందుకు ప్రయత్నించే కొద్దీ ఆమె అతన్ని మరీ మరీ రెచ్చగొట్టింది. ఆమెకి లొంగకూడదనుకుంటూనే పతనం దిశగా పయనించాడు మధు. తనేం చేస్తున్నాడో తెలీకుండానే ఆమె చేతిలో కీలుబొమ్మయిపోయి ఆమె చెయ్యమన్నట్టు చేశాడు.

ఆ క్షణంలో అమాయకమైన తన ప్రేయసి సమీర ముఖం కళ్లముందు మెదలగా అమాంతం ఆమె కౌగిలి నుంచి విడివడాలని ప్రయత్నించాడు మధు, కాని నాగుపాముల్లా ఆమె చేతులు అతని శరీరాన్ని చుట్టేశాయి. అతన్ని అరంగుళం కూడా జరగనివ్వలేదు.

ప్రమీల సామాన్యమైన స్త్రీ కాదని అతని కర్థమయ్యేటప్పటికి గొంతులోతు ఊబిలో కూరుకుపోయాడు మధు. నెత్తురు రుచి చూసిన పులిలా ఆమె అతన్ని పీల్చేసింది. అతన్ని తనకనుకూలంగా మలచుకుని దారుణంగా అతన్ని చెరిచింది. తనక్కావలసిన విధంగా అతనితో ఆడుకుంది.

చివర్న గట్టిగా ముద్దు పెట్టుకుని, ''సిసలైన మగాడివి. గొప్ప సుఖాన్నిచ్చావు. మళ్లీ రేపు వస్తాను. తలుపు గడియ పెట్టకేం...'' అంటూ అతని సమాధానానికి ఎదురు చూడకుండా తలుపు గడియ తీసుకుని చీకట్లో కలిసిపోయింది ప్రమీల.

మధుకి జరిగింది తలచుకుంటే తనమీద తనకే అసహ్యం వేసింది. తనకన్న పెద్దదైన స్త్రీతో, ఒక విడోతో ఆ అనుభవం ఎందుకో వెగటుగా, తప్పుగా, పాపంలాగా అనిపించింది. తరతరాలుగా తన రక్తంలో జీర్ణించుకుపోయిన పవిత్రత, సెంటిమెంటు- తను చేసింది క్షమించరాని అపరాధమని వేలెత్తి చూపుతుంటే, నిజంగానే తీవ్ర మనస్తాపంతో పశ్చాత్తాపంతో తను ఘోర పాపినని కుమిలిపోయాడు.

## 'అమ్మో' రోజా

**దక్షిణాదిన 'అమ్మోరి' చిత్రాలకి కొదవే లేదు. వాటికి ఆదరణ తగ్గలేదు. మొన్నటికి మొన్న సౌందర్య తొమ్మిది నాగదేవతలుగా అవతార మెత్తుతోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రోజా కూడా ఓ అమ్మవారి లాగా నటిస్తోంది. సెల్వమణి దగ్గర అసిస్టెంటుగా పనిచేసిన రాజరత్తినయ్ 'బొట్టు అమ్మన్' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడుట. మరి సెల్వమణి సంగతి అంతేనా?**


– Roja

ఆ మర్నాటి రాత్రి తలుపులు భద్రంగా బిగించి, లైటు తీసేసి పడుకున్నాడు మధు. ఓ రాత్రి వేళ ప్రమీల తలుపులు తెరవమని చాలాసార్లు తట్టింది. పేరు పెట్టి పిలిచింది. విశ్వప్రయత్నం చేసింది.

కాని, మధు మంచం మీది నుంచి లేవలేదు. కనీసం కదలకుండా అలాగే పడుకుండి పోయడు. ఊపిరి బిగబట్టి చీకట్లోకి కళ్లు చిట్లించి చూస్తూ మౌనంగా ఉండిపోయాడు.

ప్రమీల పిలిచి పిలిచి విసిగి వేసారిపోయాక 'హమ్మయ్య' అంటూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

మూడోనాడు పెళ్లికి వెళ్లిన అమ్మానాన్న వచ్చేశారు. అయినా ప్రమీల తను కనిపించినప్పుడల్లా నవ్వుతూ సైగలు చేసేది. కాని తను పొరపాటున కూడా ఆమెవైపు కన్నెత్తి చూడలేదు.

-సరిగ్గా మూడురోజుల క్రితం తను ఓ మార్పు గమనించాడు తన శరీరంలో మర్మాయవం మీద. చిన్న పుండు! దానికి తోడు మూత్ర విసర్జన చేసేటపుడు విపరీతమైన బాధ!

తనకేదో వ్యాధి సంక్రమించింది. ఆ వ్యాధి ఏమిటో తనకు తెలీదు. కాని ప్రమీల నుంచి సంక్రమించిందని అర్థమైపోయింది. అతని గుండె ఝల్లుమన్నది. శరీరం గుగుర్పాటుతో ఒణికింది. ఎవరితోను చెప్పుకోలేని బాధ.

నాన్న గారికి తెలిస్తే...!? అమ్మో! అమ్మకి తెలిసిపోతే ...!? ఊహూ! అంతకన్నా తల నరికేసుకోవటమే మేలు. ఆ అవమానం భరించటం తనవల్ల కాదు.

కాని ఈ బాధ భరించటం ఎలా? ఇంట్లో తెలిసిపోతుందేమోనని బెరుకు ఓ పక్క, ఎవరికైనా తెలిసిపోతుందేమోనని పరువు భయం మరోపక్క, ఎవరైనా డాక్టరుకి చూపించుకుందామంటే- ఎవరి కంటనైనా పడతానేమోననే బెదురు ఇంకోపక్క- మధును స్థిమితం లేకుండా చేశాయి.

'భగవాన్, నేను కావాలని చెయ్యని తప్పుకు నాకింత ఘోరమైన శిక్షా? నేను భరించలేను ప్రభూ!' ఎన్నిసార్లు తనలోతాను కుమిలిపోయాడో తనకి తెలుసు, ఆ భగవంతుడికి తెలుసు!

అందుకే ఈరోజు కాలేజిలో సమీర పలకరిస్తే కనీసం ఆమెవైపు కన్నెత్తి చూడటానిక్కూడా తనకి గిల్టీగా అనిపించింది. తనో ఘోర పాపిలా, దుర్మార్గుడిలా, రాక్షసుడిలా అనిపించాడు తనకే!

ఆమె మంచు కడిగిన మల్లెపూవులా, మంచి ముత్యంలా, దివ్య కాంతులు వెదజల్లే పవిత్ర మూర్తిలా, దేవ కన్యలా అనిపించింది. ఆమె తన నీడ పడితేనే అపవిత్రురాలైపోతుందనే విపరీత ఆలోచనలతో ఆమె నుంచి దూరంగా తొలగిపోయాడు. కాని రేపో మాపో ఆమె తనని నిలదీసి అడుగుతుంది. ఏమని సమాధానం చెప్పగలడు? ఓ పక్క సరిగ్గా నడవలేకపోతున్నాడు. పైగా ఎంత శుభ్రంగా స్నానం చేసినా ఓ రకమైన వాసన తననించి వస్తోంది. అది తనవాళ్లకి బయటి వాళ్లకి కూడా తెలిసిపోయే ప్రమాదముంది.

మధు కాలేజి నుంచి ముందుగా బయటపడి



## అంజలా ఝవేరీ లైన్లవేట

***త**రుణ్ అరోరా అనే బెంగుళూరు శాల్తీకి లైనేస్తోంది అంజలా ఝవేరి. ఈ సంగతి అందరికీ తెలిసిందా అని విచారిస్తే- తరుణ్ మహాశయుడి 'ఎల్లోరా' అపార్ట్‌మెంట్ దగ్గరే అంజలా కనిపిస్తోందట. చూసిన వాళ్లందరూ చెప్తున్న మాట ఇదే. ఈ గొడవ సంగతి పక్కన పెడితే, 'నేను దక్షిణాదికి వెళ్లిపోలేదు బాబో!' అంటోంది బాలీవుడ్‌లో ఛాన్సులు మిస్సవుతున్న అంజలా.*

బజారున పడ్డాడు.

సరిగ్గా అతని దృష్టినో బోర్డు ఆకర్షించింది.

డా. వీకేరావ్, సెక్స్ స్పెషలిస్ట్- అని రాసి వుంది. వెంటనే లోనికడుగుపెట్టాడు.

రావు మధుని సాదరంగా ఆహ్వానించాడు.

''హలో యంగ్‌మాన్, వాటీజ్ యువర్ ప్రాబ్లమ్?''

అంటూ చనువుగా అతని భుజం తట్టాడు నిమురుతూ. మధుకి చాలా బెరుగ్గా, భయంగా వుంది. తను క్లినిక్ లోపలకు ప్రవేశించినపుడు తెలిసిన వారు ఎవరైనా చూశారేమోననే అనుమానం లోలోపల పీడిస్తోంది.

డ్యాక్టర్‌కెలా చెప్పాలో ఏం చెప్పాలో తడబడ్డాడు. చివరికి ఎలాగో తన సమస్యని చెప్పేశాడు.

వీకేరావ్ అతన్ని కర్టెన్ వెనక్కు తీసుకెళ్లి పరీక్షించాడు. మధుకి డ్యాక్టర్ ముందు బట్టలు విప్పడానికి ప్రాణం పోయినంత పనైంది.

''ఓ యంగ్‌మాన్! ఒకేసారి గోల్డ్ అండ్ సిల్వర్ రెండూ సంపాదించావు కదయ్యా'' అంటూ పెద్దగా నవ్వాడు డ్యాక్టర్.

తెల్లబోయి చూశాడు మధు. అతని నవ్వు చూస్తోంటే జానపద సినిమాల్లోని మాంత్రికుడి నవ్వు గుర్తొస్తోంది. భయం వేసింది.

''గోల్డ్ అండ్ సిల్వర్ అంటే ఏమిటి సార్?'' అడిగాడు.

వీకేరావ్ మరోసారి ఒళ్లంతా కదిలిపోయేలా, పైకప్పు ఎగిరిపోయేలా నవ్వి, ''గోల్డ్ అంటే గనేరియా, సిల్వర్ అంటే సిఫిలిస్. వీటికి ముద్దు పేర్లులే. ఎనీవే తగ్గిపోతుందిలే. ఏం ఫరవాలేదు. రోజూ వచ్చి ఇంజక్షన్లు చేయించుకో ... ఇంతకీ డబ్బెంత తెచ్చావ్?'' అంటూ మళ్లీ అతని భుజం తట్టాడు లాలనగా.

మధు తండ్రి తనకు పాకెట్ మనీగా ఇచ్చిన ఏభైనోటు డ్యాక్టర్‌కిచ్చాడు. ఆయన ఆ నోటందుకుని వెంటనే జేబులో పెట్టేసుకుని, ''అబ్బాయ్, ఇవి ఖరీదైన జబ్బులు. ఖర్చు చాలా అవుతుంది'' అన్నాడు.

''అలాగే ఇస్తాను సార్! నాకు పూర్తిగా తగ్గిపోయేలా చూడండి'' ప్రాధేయపడ్డాడు మధు.

''ఓ, తగ్గిపోతుంది. నాది గ్యారంటీ!'' అన్నాడు వీకేరావ్.

అయితే, వారం రోజులు వరుసగా ఇంజక్షన్లు తీసుకున్నా బాధ తగ్గలేదు సరికదా, మరికాస్త పెరిగినట్లనిపించింది మధుకి. ఈ లోపల ఫీజుల కింద మూడు వందలు లాగేశాడు వీకేరావ్.

తండ్రికి తెలియకుండా ఒక్క రూపాయి కూడా ముట్టని మధు, బీరువా తెరిచి రెండు వందలు తీసుకున్నాడు. మరో ఏభై ఓ స్నేహితున్ని అడిగి తీసుకున్నాడు.

''సార్ నేను నడవలేకపోతున్నాను. పరీక్షలు దగ్గరపడ్తున్నాయి. నాలుగు రోజులుగా కాలేజికి పోవటం లేదు. నా బాధ వెంటనే తగ్గేలా చూడండి'' వేడుకున్నాడు మధు.

''ఓ యస్! రెండు రోజుల్లో తగ్గిపోతుంది. ఇంకో వంద పట్రా'' అన్నాడా సెక్స్‌స్పెషలిస్ట్ మధు భుజం మీద ఆప్యాయంగా తట్టి.

మధు నీరసంగా బయటి కొచ్చాడు క్లినిక్‌లో నుంచి. మరో వంద ఎవర్నడిగేది? తనకొచ్చిన వ్యాధి ఖరీదు మరీ అంత ఎక్కువ కాదని ఆ నకిలీ స్పెషలిస్టు డబ్బు కక్కుర్తితో కావాలని చికిత్స ఆలస్యం చేస్తున్నాడని, తనకి రోజూ ఇచ్చే ఇంజక్షన్ డిస్టిల్డ్ వాటర్ మాత్రమేనని, తన జబ్బు తగ్గటానికి వారం రోజులు చాలని, అది కూడా ఇతర సామాన్య రోగాల వంటిదేనని - పాపం మధుకి తెలియదు. కనీసం, తోటి స్నేహితులతో చెప్పుకున్నా అతని వ్యాధి నయమైపోయి వుండేది.

మధు మనసులో ఓ స్థిర నిర్ణయానికొచ్చాడు. ఎకాఎకిన రైలు పట్టాలవైపు నడిచాడు. వేగంగా వస్తున్న రైలు అతని శిరస్సును మొండెం నుంచి వేరు చేసేసింది క్షణాల్లో!

మర్నాటి పోస్టులో సమీరకు ఓ ఉత్తరం వచ్చింది.

- అందులో, తనకి సంక్రమించిన వ్యాధి గురించి, మందులు వాడినా తగ్గకపోవటం గురించి ప్రస్తావించి, మంచి అబ్బాయిని చూసి పెళ్లి చేసుకోమని సమీరను కోరుతూ, తనకి జీవితం మీద విరక్తి కలిగిందని, తను ఆత్మహత్య చేసుకుంటున్నానని, తనకోసం బాధపడవద్దని రాశాడు మధు.

ఉత్తరాన్ని చదువుతూనే మొదలు నరికిన చెట్టులా కూలిపోయింది సమీర.

''మధూ, ఎంత పని చేశావ్? నీ మనసెరిగిన కాబోయే భార్యను- నాతో విషయం ఇదీ అని చెప్పి వుంటే నిన్ను బతికించుకుని వుండేదాన్ని కదా! ఉత్తరంలో రాయగలిగింది నోటితో చెప్పలేక పోయావు. నన్నన్యాయం చేసిపోయావు'' అంటూ రోదించింది సమీర.

కాసేపటి తర్వాత తెప్పరిల్లి, మధు మరణానికి కారణం తెలీక పుట్టెడు దుఃఖంతో పిచ్చి వాళ్లయి పోతున్న అతని తల్లితండ్రులకీ విషయం చెప్పాలనుకుంటూ లేచింది. అయితే అంతలోనే వివేకం వెన్ను తట్టగా, ఆ ప్రయత్నం విరమించుకుని ఉత్తరాన్ని ముక్కలుగా చించేసింది.

'అందరి దృష్టిలోను మధు బుద్ధిమంతుడు, పవిత్రుడు! అతని గురించి మంచి చరిత్ర వుంది. ఏ నిజాన్ని పైకి చెప్పుకోలేక, అవమానాన్నీ తనతోనే తీసుకుపోయాడో ఆ రహస్యాన్ని బట్టబయలు చేసి, చనిపోయిన మధుకి చెడ్డపేరు తీసుకురాకూడదు. అతని స్నేహితురాలిగా, ప్రియురాలిగా, ఆత్మీయురాలిగా అతని రహస్యాన్ని తనలోనే దాచుకోవటం తన కర్తవ్యం! ... అప్పుడే మధు ఆత్మకి శాంతి చేకూరుతుంది.' ఓ గాఢమైన నిట్టూర్పు వెలువడింది, సమీర గుండె అట్టడుగు నుండి.

ఓ పక్క సెక్స్ ఎడ్యుకేషన్ విద్యార్థి దశ నుంచీ బోధించాలని పలువురు అభిప్రాయ పడుతున్న ఈ ఆధునిక కాలంలో సెక్స్ మాటెత్తితేనే పిల్లలు పాడై పోతారని భావించే ఛాందస తల్లి దండ్రులు తమ పిల్లలకు ఆ విజ్ఞానాన్ని బోధించటానికి విముఖత చూపిస్తున్నంత కాలం, సెక్స్ గురించి అవగాహన లేని మధులాంటి అమాయకులైన యువకులు ఆత్మాహుతి చేసుకోక తప్పదేమో!